This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | |

Code No. 60/S/A/T

Set - A

# TELUGU

# తెలుగు

# (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

**సూచనలు :**

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 60/S/A/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : **3** గంటలు | గరిష్ఠ మార్కులు: **100**

గమనిక:

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు. వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి. **10 x 1 = 10 మా.**

**1.** సుఖదు:ఖాలను లెక్కించక కృషి చేసే వారెవరు?

(A) సోమరి (B) కార్యసాధకుడు

(C) అవివేకి (D) బలశాలి

**2.** 'రాత' భాషకు సమకూర్చేది

(A) స్థిరత (B) క్రమత

(C) బలం (D) అలంకారం

**3.** ముత్యాల సరాలు రచించినది ఎవరు

(A) జాషువా (B) కృష్ణశాస్త్రి

(C) శ్రీశ్రీ (D) గురజాడ

**4.** అరవిందుడు ఒక

(A) పండితుడు (B) తత్త్వవేత్త

(C) వీరుడు (D) కవి



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

5. పద్మం వికసిస్తే పరిమళం ఏమవుతుంది

(A) నశిస్తుంది (B) పెరుగుతుంది

(C) తగ్గుతుంది (D) వ్యాపిస్తుంది

6. చెట్టుపై నుంచి ఆపిల్ పడటాన్ని చూసిన శాస్త్రవేత్త

(A) ఐన్‌స్టీన్ (B) న్యూటన్

(C) అరిస్టాటిల్ (D) డార్విన్

7. తెలుగు మాస్టారు అర్థం చెప్పమని ఇచ్చిన పదం

(A) గంధర్వపతి (B) గంధమాదనం

(C) గాంధారపతి (D) గంగాధరుడు

8. 'మంజీరనాదాలు' అంటే అర్థం

(A) మంజీరా నది (B) తుమ్మెద నాదాలు

(C) మంజరీ నాదం (D) కాలి అందెల చప్పుడు

9. 'ప్రత్యుత్తరం' అనే మాటకు అర్థం

(A) ఉపకారం (B) అపకారం

(C) సమాధానం (D) ప్రశ్న

10. దేశ స్వాతంత్ర్యానికి గాంధీజీ ఉపయోగించిన ఆయుధం

(A) ధనుస్సు (B) గద

(C) కత్తి (D) సత్యాగ్రహం



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

11. దుర్గాబాయి దేశాభిమానాన్ని వివరించండి 5

**లేదా**

దాశరథి రచనలోని సందేశాన్ని తెలపండి.

12. చదవడం, రాయడం వల్ల వచ్చే ప్రయోజనాలను వివరించండి. 5

**లేదా**

'స్వభాష' అవసరాన్ని మీ పాఠం ఎలా బోధించిందో తెల్పండి.

13. గురజాడ బోధించిన దేశభక్తిని వివరించండి. 4

**లేదా**

బోయి భీమన్న గురించి రాయండి.

14. నిత్యజీవితంలో శాస్త్రదృష్టి ఆవశ్యకతను గుర్తించండి. 4

**లేదా**

'చాసో' కథలోని కృష్ణున్ని మీరు అర్థం చేసుకున్న విధానాన్ని వివరించండి.

15. లలిత కళల ప్రయోజనాలను వివరించండి. 4

**లేదా**

సుభద్రా కల్యాణ కథా విశేషాలను తెలపండి.

16. క్రింది వాటిల్లో ఆరింటికి జవాబులు రాయండి. 6x3=18

(a) దుర్గాబాయి పొందిన బిరుదులేవి?

(b) శివతాండవం కలిగించిన ఆనందాన్ని వివరించండి.

(c) గిరిజనులు ప్రాచీనులని చెప్పడానికి లభించే ఆధారాలు?

(d) కవయిత్రి మొల్ల రచనా విధానాన్ని వివరించండి.

(e) విజయనగర సామ్రాజ్య స్థాపన, పతనం గురించి రాయండి.

(f) క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరించండి.

(g) కొంగ మాటలు విన్న చేపలు ఏమని ప్రార్థించాయి.

(h) పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వ పాత్రను వివరించండి.

(i) 'తుల్యభాగ జననం' పాఠాన్ని మీ మాటలలో తెలపండి.

(j) ఎన్నికల సమయంలో జరిగే మోసాల గురించి తెలపండి.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

17. క్రింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థ తాత్పర్యాలు రాయండి. 5

A ఇన వంశోద్భవుడైన రాఘవుడు, భూమీశాత్మజుల్, వేడ్కతో
డను వీక్షింప, మునీశ్వరుండలర, గోదండంబు చేనంది, చి
వ్వన మోపెట్టి, గుణంబు పట్టి, పటు బాహాశక్తితో దీసినం
దునియెం జాపము భూరి ఘోషమున, వార్ధుల్ మ్రోయు చందంబునన్.

**లేదా**

B మలగి మలంగి భీమపతి మందిర మండల సిద్ధ భూమికిం
తొలగి దొలంగి యుచ్చలిత తోయ తరంగ పరంపదోద్ధతిన్
చెలగి జెలంగి యారభటి శీర్ణ ధరాధర ధాతు రేణులం
కలగి కలంగి పారె వడి గౌతమ కన్యక దక్షవాటికిన్.

18. పార్వతీశం వ్యక్తిత్వాన్ని మీ పాఠ్యం ఆధారం చేసుకొని విశ్లేషించండి. 5

19. పార్వతీశం ఇంగ్లడుకు ఎందుకు వెళదామనుకున్నాడు. 4

**లేదా**

థామస్ కుక్ కంపెనీ వారు పార్వతీశానికి కలిగించిన సౌకర్యాలేమిటి?

20. క్రింది వాటిల్లో రెండింటికి జవాబులు రాయండి. 2x3=6

A. పార్వతీశం తండ్రికి రాసిన ఉత్తరంలోని సంగతులు

B. పార్వతీశానికి స్నేహితుని హితోపదేశం

C. చెన్నపట్నం లోని రైల్వే స్టేషన్లను చూసిన పార్వతీశం అభిప్రాయాలు.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

**21.** క్రింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబు రాయండి. **3**

A. ప్రపంచ తెలుగు మహాసభలు

B. వ్యవసాయం - రైతులు - కరువు

C. నేటి రాజకీయాలను గురించి చర్చిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**22.** క్రింది పద్యానికి భావం రాయండి. **3**

A. తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుండు

పుట్టనేమి వాడు గిట్టనేమి?

పుట్టలోని చెదలు పుట్టదా గిట్టదా!

విశ్వదాభిరామ వినురవేమ.

**లేదా**

B. క్రింది గద్యం చదివి, దాని క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

సమాచారం జ్ఞానానికి ముడిపదార్ధం వంటిది. జ్ఞాన పిపాసి యైన మానవుడు శరవేగంతో సమాచార ప్రక్రియను దేశప్రగతి సూచికగా మలిచాడు. సమాచార సాంకేతిక రంగం గొప్ప మ్యాజిక్ రంగం.

ప్రశ్నలు :

1. జ్ఞానినికి ముడి పదార్ధం ఏది?
2. మానవుడు ఏ ప్రక్రియను దేశప్రగతికి సూచికగా భావించాడు?
3. కవి/రచయిత భావనలో మ్యాజిక్ రంగం ఏది?

**23.** (A) క్రింది వాటిల్లో రెంటికి అర్థాలు వివరించి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **2x2=4**

A. కాకతాళీయం

B. తలప్రాణం తోకకు రావడం

C. తోడునీడ

D. కలిమిలేములు

**లేదా**

(B) క్రింది వాటిల్లో రెండిని సోదాహరణంగా వివరించండి.

A. విశేషణం

B. జాతీయాలు

C. జంటపదాలు

D. అనునాసికాలు



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

**24.** అతిశయోక్తి అలంకారాన్ని లేదా 'ఉత్ప్రేక్ష' ను కాని వివరించండి. **2**

**25.** చంపకమాల పద్య లక్షణాలను వివరించండి. **3**

**లేదా**

'క్షతివాతాహతి దూలి తూల శకలాకారంబులై పారిద' -

ఈ పద్యపాదాన్ని గణవిభజన చేసి ఏ పద్య పాదమో తెల్పండి.

**26.** క్రింది వాటిల్లో రెండు సమాసాలు వివరించండి.

A. సురాసురులు

B. జ్ఞానాన్వేషణ

C. త్రివర్ణాలు

D. విద్యాసారము

**27.** క్రింది వాటిల్లో రెండింటి సంధి విశేషాలు తెల్పండి. **2**

A. రామాలయం

B. నరేంద్రుడు

C. ప్రత్యేకము

D. అభ్యుదయం

**లేదా**

"శ్రీ శ్రీ 'మహాప్రస్థానం' అనే గొప్ప కావ్యాన్ని రచించాడు" అనే వాక్యంలోని భాషాభాగాలను గుర్తించండి.

**28.** క్రింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి అర్థం రాయండి. **1**

A. దైత్యులు

B. గిరిజ

C. అనలము

D. పుడమి



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

**29.** క్రింది పదాలకు ప్రకృతి, వికృతులు రాయండి. **2**

A. అంబ B. భాష

C. కర్జము D. పుణ్యము

**30.** (A) క్రింది వాటిల్లో రెండింటికి నానార్థాలు రాయండి. **2**

A. రాజు B. వర్ణము

C. హరి D. ధర

**లేదా**

(B) క్రింది వాటిల్లో రెండింటికి పర్యాయ పదాలు రాయండి.

A. రవి B. ఇల

C. స్త్రీ D. ఆహారం

**31.** మీ పాఠ్యాంశమాధారంగా క్రింది ఖాళీలను పూరించండి. **3**

A. కుటుంబరావు ______________దృష్టి గల రచయిత.

B. తెలుగు______________ వచన రచనకు ఒక ప్రత్యేకత ఉంది.

C. పుట్టపర్తి నారాయణాచార్యులు తన 14 వ ఏటనే ________ కావ్యాన్ని రచించారు.

**32.** క్రింది పదాలను నిఘంటువు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి. **3**

A. నవ B. కల

C. అతడు D. కాయలు

E. లవణము F. జడ



UNNATI EDUCATIONS
9899436384, 9654279279